VEGA
JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 12

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శుక్రవారం 16 మే 2025



## జన్మదిన శుభాకాంక్షలు



ప్రజాహితం కోరుకునే మహోన్నత
వ్యక్తిత్వం కలిగిన సేవా తత్పరులు...
స్నేహశీలి... ఎంత ఎదిగినా ఒదిగి వుండే నైజం
ప్రముఖ పారిశ్రామిక వేత్త...
మాజీ మంత్రివర్యులు, మాజీ రాజ్యసభ సభ్యులు

గౌ॥ శ్రీ టి.జి. వెంకటేష్ గారికి

## జన్మదిన శుభాకాంక్షలు

నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలుతో
ఉండాలని కోరుకుంటూ...



శ్రీ టి.జి. వెంకటేష్ గారు
మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ మంత్రివర్యులు,
ప్రముఖ పారిశ్రామికవేత్త, కర్నూలు

## తటవర్తి రమేష్

ఆంధ్రప్రదేశ్ ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర సెక్రటరీ
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు
కావలి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు
కావలి



# వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి లోకేష్

● అండగా ఉంటానని భరోసా



**ఒంగోలు,కలంకౌంటర్ :** ఇటీవల ఒంగోలులో దారుణహత్యకు గురైన టీడీపీ నేత, మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలులోని వీరయ్య చౌదరి నివాసానికి వెళ్లిన మంత్రి లోకేష్.. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వీరయ్య చౌదరి సతీమణి, కుమారుడు, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వీరయ్య చౌదరితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేసుకున్నారు. యువగళం పాదయాత్ర సమయంలో తనతో పాటు అడుగులు వేశారని, పార్టీ పటిష్ఠత కోసం కృషిచేసిన వీరయ్య చౌదరి దారుణహత్య బాధాకరమని అన్నారు. హత్య నిందితులను కఠినంగా శిక్షిస్తామన్నారు. వీరయ్య చౌదరి కుటుంబానికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, ఉగ్ర నరసింహా రెడ్డి, బీఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

● పీఎం స్వా నిధి ఆన్లైన్ కార్యక్రమం ప్రారంభం



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** చిరు వ్యాపారులను ఆదుకోవడమే చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యం అని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి, కార్పొరేషన్ 45 డివిజన్ ఇంచార్జ్,పి. వి. ఫణి కుమార్ అన్నారు.పీఎం స్వా నిధి కార్యక్రమంలో భాగంగా మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు స్థానిక సచివాలయంలో గురువారం పలువురు చిరు వ్యాపారులతో పీఎం స్వా నిధి ఆన్లైన్ కార్యక్రమాన్ని 45 డివిజన్ సచివాలయంలో ప్రారంభించారు. ఫణి కుమార్ మాట్లాడుతూ చిరు వ్యాపారస్తులను గుర్తించి వారికి భరోసా కల్పించే విధంగా రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చిరు వ్యాపారుల జీవనోపాధికి పదివేల రూపాయల నుండి వారి వారి వ్యాపార అర్హతను బట్టి బ్యాంకు లోన్ సౌకర్యం పీఎం స్వా నిధి కార్యక్రమం ద్వారా చేపట్టడం జరిగిందన్నారు. వ్యాపారం చేసేవారు వారి అర్హతను బట్టి పదివేల రూపాయల నుండి ఆ పై న కూడా వారు బ్యాంకుల ద్వారా ప్రభుత్వ సహకారంతో రుణాలు పొంది వారి వ్యాపార అభివృద్ధిని మరింత బలోపేతం చేసుకోవచ్చున్నారు. చిరు వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు గంజాల రవికుమార్, కొనకళ్ళ భాను ప్రసాద్, డివిజన్ సచివాలయ అడ్మిన్ షేక్ అల్లాబక్షు,వెల్ఫేర్ సెక్రెటరీ, ఏ .రామాంజనేయులు పాల్గొన్నారు.

## సింధూర్ విజయ తిరంగా ర్యాలీ విజయవంతం చేద్దాం



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** దేశం లో పెహల్గం దాడి తర్వాత పాకిస్తాన్ కు మరియు పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద వ్యవస్థకు మన దేశ రక్షణ వ్యవస్థ చాలా గట్టి బుద్ధి చెప్పిన మన కేంద్ర నాయకత్వం భారతదేశ రక్షణ వ్యవస్థ మరియు మన ఆయుధ శక్తిని ప్రపంచానికి పరిచయం చేసిన సందర్భంగా సింధూర్ విజయ ర్యాలీ మే16. వ తేదీన మచిలీపట్నం లో ఉదయం 8 గంలకు కోనేరు సెంటర్ నుండి బస్టాండ్ వరకు... జిల్లా స్థాయిలో ఎన్డీఏ కూటమి సభ్యులందరితో కలిసి జాతీయ పతాకాలు చేతపట్టి తిరంగా ర్యాలీ లో కృష్ణాజిల్లా నుండి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మచిలీపట్నం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఏర్పాటుచేసిన సమావేశం లో ఎన్ డి ఏ కూటమి నాయకులు బిజెపి జిల్లా అధ్యక్షులు గుత్తికొండ రాజబాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు ఇలియాస్ భాష, జనసేన పట్టణ అధ్యక్షులు గడ్డం రాజు ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంత వెంకట గజేంద్ర రావు ,చిరువోలు బుచ్చిరాజు ,సూరే లక్ష్మీనారాయణ గాంధీ పుప్పాల రాము తుంగల మురళి ,సుదర్శన్ శేష్ కుమార్, నాగలింగం అయోధ్య రాము ,పోతిరెడ్డి కృష్ణ కాంత్ ,చలమల శెట్టి రామకృష్ణ తాతినేని శ్రీరామ్ తదితరులుపాల్గొన్నారు.

## "వెండి పాత్ర సమర్పించిన కృష్ణా జిల్లా పూర్వ కలెక్టర్



**విజయవాడ,కలంకౌంటర్ :** శ్రీ దుర్గామల్లేశ్వరుల సేవలో వినియోగించడానికి పూర్వ కృష్ణా జిల్లా కలెక్టర్ బి. లక్ష్మీ కాంతం 2 కిలోల 28 గ్రాముల వెండి 5 గిన్నెల నివేదన పాత్ర సమర్పించారు. ఈ సందర్భంగా దాత, కుటుంబీకులకు శ్రీ అమ్మవారి దర్శనం, ఆశీర్వచనం ఏర్పాటు చేసి, చిత్రపటం, ప్రసాదాలను దేవస్థానం నుండి అందించారు.

# రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి వేగంగా అడుగులు

● సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ● 19 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 33 వేల కోట్ల పెట్టుబడులకు ఆమోదం

● ఇప్పటివరకు 6 ఎస్ఐపీబీల్లో 76 ప్రాజెక్టుల ద్వారా రూ.4,95,796 కోట్ల పెట్టుబడులకు ఆమోదం

**అమరావతి,కలంకౌంటర్ :** రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి వేగంగా అడుగులు పడుతున్నాయి. కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీలతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశీ సంస్థల ఆసక్తి చూపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుని వెను వెంటనే ప్రాజెక్టుల స్థాపనకు శ్రీకారం చుడుతున్నాయి. ఇప్పటికే కొన్ని సంస్థలు శంకుస్థాపనలు కూడా నిర్వహించగా... మరి కొన్ని కంపెనీలు పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకుంటున్నాయి. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రంపై విశ్వాసం కోల్పోయిన పారిశ్రామిక వేత్తలను తిరిగి రాష్ట్రానికి రప్పించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలితాలను ఇస్తున్నాయి. 11 నెలల కాలంలో ఎస్ఐపీబీ ఇప్పటికి 6 సార్లు సమావేశం కాగా, 76 ప్రాజెక్టులకు సంబంధించి రూ.4,95,796 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపింది. వీటి ద్వారా 4,50,934 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి. తాజాగా గురువారం సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 6వ ఎస్ఐపీబీ సమావేశంలో 19 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. వీటికి సంబంధించి రూ. 33 వేల కోట్లకు పైగా పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఎనర్జీ, టూరిజం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఈ పెట్టుబడుల ద్వారా దాదాపు 35 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.



**ప్రాజెక్టుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ :** ఈ సందర్భంగా సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... 'రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ముందుకు వచ్చి ఒప్పందాలు చేసుకున్న సంస్థలు... ప్రాజెక్టుల శంకుస్థాపన నుంచి ప్రారంభోత్సవం వరకు అధికారులు నిరంతర పర్యవేక్షణ జరపాలి. ప్రతి ప్రాజెక్టు పురోగతిని నిరంతరం ఫాలోఅప్ చేయాలి. ఆయా సంస్థల పెట్టుబడులు, క్షేత్ర స్థాయి పనుల స్థితిగతులను తెలుసుకునేందుకు డాష్ బోర్డ్ తీసుకురావాలి. తద్వారా ఏ ప్రాజెక్టు ఏ స్థాయిలో ఉంది అనేది తెలుసుకోవచ్చు. పెట్టుబడులతో పాటు వచ్చిన ఉద్యోగాల వివరాలతో పోర్టల్ రావాలి. ఎస్ఐపీబీ సమావేశాల్లో కొత్త పెట్టుబడులకు ఆమోదం తెలపడంతో పాటు... ఇప్పటికే ఆమోదం తెలిపి ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రోగ్రెస్ వివరించాలి' అని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

**50 వేల హోటల్ రూములు లక్ష్యం :** టూరిజం ప్రాజెక్టుల ఏర్పాటుపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...'టూరిజం సెక్టార్‌లో హోటళ్లు, రూముల కొరత ఉంది. పెద్దఎత్తున హోటల్ రూమ్‌లు వస్తే పర్యాటకానికి ఊపు వస్తుంది. 50 వేల రూమ్‌లు అందుబాటులోకి తేవాలి అనేది మన ముందున్న లక్ష్యం. హోటల్ రూమ్‌ల ధరలు అందుబాటులో ఉంటే పర్యాటకులు ఆయా ప్రాంతాల్లో బస చేస్తారు. కారవాన్‌కు సంబంధించి పాలసీని కూడా సిద్ధం చేసి అమల్లోకి తేవడం ద్వారా కొత్త పర్యాటకులకు కొత్త అనుభూతి కలుగుతుంది. తద్వారా పర్యాటక ఆదాయం కూడా పెరుగుతుంది. ముఖ్యంగా దేవాలయాలకు వచ్చే వారికి మంచి వసతి అనేది చాలా ముఖ్యం. కుటుంబాలతో వచ్చే వారు ప్రశాంతమైన, పరిశుభ్రమైన వాతావరణంలో ఉండాలి అనుకుంటారు. రాష్ట్రంలో రద్దీగా ఉండే 21 దేవాలయాల్లో వసతి సౌకర్యం పెంచే చర్యలు తీసుకోవాలి. టెంట్లు (గుడారాలు) ఏర్పాటు చేసి వసతి కల్పించే ప్రాజెక్టులను ప్రారంభించాలి. అదే విధంగా గోదావరి, కృష్ణా నదుల వద్ద నిర్మిస్తున్న హారతుల కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక శోభ పెంచేలా చేపట్టాలి' అని ముఖ్యమంత్రి సూచించారు. పారిశ్రామికరంగంపై మాట్లాడుతూ... 'వ్యవసాయ వ్యర్థాలను కొన్ని చోట్ల తగలబెడుతున్నారు... దీన్ని నివారించాల్సి ఉంది. చిన్నచిన్న ప్లాంట్ల ద్వారా అగ్రికల్చర్ వేస్టేజ్ సర్క్యులర్ ఎకానమీగా మార్చాలి. అగ్రికల్చర్ వేస్టేజ్ సద్వినియోగం చేసేందుకు పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలి' అని సీఎం సూచించారు.

**6వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన పెట్టుబడుల వివరాలు :** 6వ ఎస్ఐపీబీ సమావేశంలో వివిధ రంగాలకు చెందిన మొత్తం 19 సంస్థలకు సంబంధించి రూ. 33,720 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. వీటి ద్వారా 34,621 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి.

**ఐ అండ్ సి డిపార్ట్‌మెంట్ :** 1) డెక్కన్ ఫైన్ కెమికల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ : కుమరవరం, అనకాపల్లి జిల్లా - రూ.1,560 కోట్ల పెట్టుబడులు, 1,800 ఉద్యోగాలు 2) భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ : పాలసముద్రం, శ్రీ సత్యసాయి జిల్లా - రూ.1,400 కోట్ల పెట్టుబడులు, 800 ఉద్యోగాలు 3) పీయూఆర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ : ఓర్వకల్, కర్నూలు జిల్లా - రూ.1,286 కోట్ల పెట్టుబడులు, 1,200 ఉద్యోగాలు 4) బ్లూ జెట్ హెల్త్ కేర్ లిమిటెడ్ : రాంబిల్లి, అనకాపల్లి జిల్లా - రూ.2,300 కోట్ల పెట్టుబడులు, 1,750 ఉద్యోగాలు 5) జుపిటర్ రెన్యూవబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ : రాంబిల్లి, అనకాపల్లి జిల్లా - రూ.2,700 కోట్ల పెట్టుబడులు, 2,216 ఉద్యోగాలు

**టెక్స్‌టైల్ డిపార్ట్‌మెంట్ :** 6) రాంభద్ర ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ : తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా - రూ.228 కోట్ల పెట్టుబడులు, 250 ఉద్యోగాలు 7) మోహన్ స్పింటెక్స్ : మాలవల్లి, కృష్ణా జిల్లా - రూ.482 కోట్ల పెట్టుబడులు, 1,525 ఉద్యోగాలు

8) ఏటీసీ టైర్స్ ఏపీ ప్రైవేట్ లిమిటెడ్ : అచ్యుతాపురం, అనకాపల్లి జిల్లా - రూ.1,779 కోట్ల పెట్టుబడులు, 600 ఉద్యోగాలు

**ఏపీఐఐసీ డిపార్ట్‌మెంట్ :** 9) వింగ్‌టెక్ మొబైల్ కమ్యూనికేషన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి జిల్లా - రూ.1,061 కోట్ల పెట్టుబడులు, 10,098 ఉద్యోగాలు 10) అలీప్ కుప్పం : చిత్తూరు జిల్లా - రూ.5 కోట్ల పెట్టుబడులు, 1,500 ఉద్యోగాలు

**ఎనర్జీ డిపార్ట్‌మెంట్ :** 11) నితిన్ సాయి కనస్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ : ఏలూరు జిల్లా - రూ.150 కోట్ల పెట్టుబడులు, 500 ఉద్యోగాలు 12) దేశ్‌రాజ్ సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ : అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు - రూ.2,920 కోట్ల పెట్టుబడులు, 230 ఉద్యోగాలు 13) ఆంప్లస్ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ : కడప జిల్లా - రూ.3,941 కోట్ల పెట్టుబడులు, 260 ఉద్యోగాలు 14) బొండాడ ఇంజినీరింగ్ లిమిటెడ్ : అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు - రూ.9,000 కోట్ల పెట్టుబడులు, 3,900 ఉద్యోగాలు

**టూరిజం డిపార్ట్‌మెంట్ :** 15) బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ ఎల్ఎల్పి: తిరుపతి - రూ.150 కోట్ల పెట్టుబడులు, 350 ఉద్యోగాలు 16)స్రవంతి హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి - రూ.327 కోట్ల పెట్టుబడులు, 570 ఉద్యోగాలు 17) వరుణ్ హాస్పటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ : విశాఖపట్నం - రూ.899 కోట్ల పెట్టుబడులు, 1,300 ఉద్యోగాలు

**ఐటీ డిపార్ట్‌మెంట్ :** 18) డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ : శ్రీసిటీ, తిరుపతి జిల్లా - రూ.2,475 కోట్ల పెట్టుబడులు, 5,150 ఉద్యోగాలు 19) సెన్సోరెమ్ ఫోటోనిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ : కర్నూలు జిల్లా - రూ.1,057 కోట్ల పెట్టుబడులు, 622 ఉద్యోగాలు

# అందరికీ ఉద్యోగ అవకాశాలు అద్భుతం - మంత్రి కొల్లు రవీంద్ర

● జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి కృష్ణా యూనివర్సిటీలో అచీవర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర

**కృష్ణా విశ్వవిద్యాలయం/మచిలీపట్నం,కలంకౌంటర్ :** కృష్ణా విశ్వవిద్యాలయంలో ఫార్మసీ, ఇంజినీరింగ్ విద్యార్థులకు నూరు శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించడం అద్భుతం అని రాష్ట్ర గనులు , భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రశంసించారు. గురువారం డా బిఆర్ అంబేద్కర్ అకడమిక్ బ్లాక్ లోని రవీంద్రనాథ్ ఠాగూర్ సమావేశపు మందిరంలో మొదటిసారి ఏర్పాటు చేసిన అచివర్స్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విశ్వవిద్యాలయంలో చదువును పూర్తి చేసుకుని ప్రాంగణ ఎంపికల ద్వారా వివిధ కంపెనీలలో ఉద్యోగాలు పొందిన యువతకు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి ఉద్యోగ నియామక పత్రాలను అందించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎన్నో కష్టాలకోర్చి పిల్లలను చదివిస్తారని, చదువు పూర్తి చేసుకుని ఉద్యోగం సాధిస్తే వారి తల్లితండ్రులను గర్వపడేలా చేసినవారవుతారని అన్నారు. ఈ పోటీ ప్రపంచంలో ఎవరైతే వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారో వారు తప్పక అభివృద్ధిని సాధిస్తారన్నారు. రూ. 45 కోట్లతో విశ్వవిద్యాలయంలో సర్వ సౌకర్యాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. పల్లె తుమ్మలపాలెం గ్రామంలో మెగా ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, దీని ద్వారా పెద్ద మొత్తంలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. త్వరలోనే మచిలీపట్నం పోర్టు నిర్మాణం పూర్తికానున్నదని, ఈ నేపథ్యంలో పోర్టు ఆధారిత పరిశ్రమలు వస్తాయని, యువత ఇతర నైపుణ్యాలు అభివృద్ధి చేసుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. ప్రపంచంలో అత్యధిక యువశక్తి కలిగిన దేశం భారతదేశమని, యువత వినూత్నంగా ఆలోచిస్తే అద్భుతాలు సృష్టిస్తారని, ఆ దిశగా యువత కృషి చేసి అభివృద్ధి చెందాలని సూచించారు. జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, సంవత్సరాలు తరబడి ఒకే ఉద్యోగం చేయాల్సిన అవసరం




లేదని, ఇతర ఉద్యోగ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. ఇంజినీరింగ్, డాక్టర్ కోర్సుల వైపు కాకుండా ఇతర రంగాలను ఎంచుకోవడం కూడా చాలా అవసరం అన్నారు. స్వీయ అభివృద్ధితో పాటు సమాజ అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఉద్యోగాలు పొందిన యువతకు ఈ సందర్భంగా సూచించారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ మాట్లాడుతూ కృష్ణా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఏడాదికి తొమ్మిది లక్షల రూపాయలు ప్యాకేజీతో ఎంపిక అవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కొంత మంది విద్యార్థులు ఏడు, నాలుగు ఉద్యోగాలు పొందడం ఇక్కడ పనిచేస్తున్న అధ్యాపకుల పనితీరుకు నిదర్శనమన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పెద్దమొత్తంలో ప్యాకేజ్ ద్వారా ఉద్యోగం పొందిన విద్యార్థులను మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సత్కరించారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థుల తల్లితండ్రులకు సత్కారం చేసి వారీ చేతులమీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొనకళ్ళ జగన్నాధ రావు (బుల్లయ్య), నెక్స్ట్ హబ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సిఈఓ సాయికృష్ణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, పలువురు ఆచార్యులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న హోం మంత్రి అనిత





**విజయవాడ,కలంకౌంటర్ :** శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో శ్రీ కనక దుర్గమ్మ వారిని. రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వి. అనిత కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి వి.కె.శీనానాయక్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం,చిత్రపటం ప్రసాదా లు అందించారు.

# అనుమతి లేకుండా చెట్లు నరకటానికి ఎంత ధైర్యం

● వాల్టా చట్టప్రకారం చర్యలు తీసుకోండి ● ఈ ఘటనలపై ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తీవ్ర ఆగ్రహం








**చల్లపల్లి/మోపిదేవి,కలంకౌంటర్ :** ఇష్టారాజ్యంగా వాల్టా చట్టం ఉల్లంఘించి రోడ్ల పక్కన చెట్లను ఎవరైనా నరికితే ఉపేక్షించేది లేదని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. గురువారం చల్లపల్లి, మోపిదేవి మండలాల పరిధిలోని పెద్దకళ్లేపల్లి రోడ్డులో దారి పొడవున పలు చోట్ల చెట్లను మట్టానికి నరికివేసిన తీరును ఎమ్మెల్యే పరిశీలించారు. జాతీయ రహదారి-216 పక్కన మొక్కలు తగలబెట్టిన తీరు పరిశీలించారు. ఈ ఘటనలపై ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోడీ పదేళ్ల క్రితం ఇచ్చిన స్వచ్ఛ భారత్ పిలుపు అందుకుని నిర్విరామంగా స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం నిర్వహిస్తున్న డాక్టర్ డీ.ఆర్.కే.ప్రసాద్ - డాక్టర్ టీ.పద్మావతి దంపతులు, వందలాది మంది స్వచ్ఛ కార్యకర్తలు ప్రతి రోజు తెల్లవారు ఝామునే లేచి రోడ్ల పక్కన చెట్లు నాటి, ట్యాంకర్లతో క్రమం తప్పకుండా నీరు పోసి వేలాది మొక్కలు పెంచుతున్నారని తెలిపారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రశంసలు అందుకుందన్నారు. వారు అందిస్తున్న స్ఫూర్తిని పట్టించుకోకుండా ఎవరికి వారు చెట్లను నరికితే సహించేది లేదన్నారు. ఒక మొక్క నాటి సంరక్షించి పెంచటం కష్టమని, అలాంటిది స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు వేలాది మొక్కలు నాటి పెంచటం గర్వకారణం అన్నారు. చెట్లను నరకటం ఉపేక్షించరాని నేరం అన్నారు. తహసీల్దార్ అనుమతి లేకుండా చెట్లు నరకకూడదని స్పష్టం చేశారు. అధికారులు ఉపేక్షిస్తే చెట్లు మిగలవు అన్నారు. నియోజకవర్గంలో అధికారులు ఖచ్చితంగా చట్టాన్ని పరిరక్షించి అమలు చేయాలని స్పష్టం చేశారు. చెట్ల సంరక్షణకు అధికారులతో పాటు ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో సీఎం పర్యటన రూట్ ఎటు ఉంటే అటు ఇష్టారాజ్యంగా చెట్లు నరికేశారని, అలాంటి పాలన వద్దని ప్రజలు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేశారన్నారు. ఇంకా అలాంటి ఆలోచనలు పాటిస్తే చర్యలు తప్పవన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు వెంటనే ఇష్టారాజ్యంగా చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. చెట్లు నరికింది ఎంతటి వారినైనా సహించకుండా వాల్టా చట్టం అమలు చేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. చట్టాల అమలులో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఓలు బాధ్యతగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ డీ.వనజాక్షి, ఎంపీడీఓ డాక్టర్ ఏ.వెంకటరమణ, స్వచ్ఛ చల్లపల్లి కన్వీనర్ డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, సీఐ కే.ఈశ్వరరావు, ఎస్ఐ పీ.ఎస్.వీ సుబ్రహ్మణ్యం, వీఆర్ఓలు మత్తి గోపాలకృష్ణ, అమలేశ్వరరావు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# నూకల రమేష్ మృతి



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్నేహశీలి, ఇమిటేషన్ జ్యూయలరీ పరిశ్రమ ప్రముఖుడు నూకల రమేష్ మృతి చెందారు. సత్య గోల్డ్ నూకల సురేష్,ప్రసాద్ ల సోదరుడు.అందరితో సత్సంబంధాలు కొనసాగించే వ్యక్తిగా గుర్తింపు పొందిన నూకల రమేష్ మృతి పట్ల పలువురు ప్రముఖులు,వివిధ పార్టీల నాయకులు, వ్యాపారులు , స్నేహితులు సంతాపం వ్యక్తం చేశారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

# ఉచిత హ్యాండ్ రైటింగ్ క్లాసులు





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక గాంధీ విద్యాలయ లో విద్యార్థులకు చేతి వ్రాత లో నైపుణ్యం పెంచేందుకు ఉచిత హ్యాండ్ రైటింగ్ క్లాసులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సమాజం అధ్యక్షుడు తాడేపల్లి మెహెర్ బాబా,గాంధీ విద్యాలయ కన్వీనర్ మాజేటి చక్రవర్తి,వెచ్చా సత్యనారాయణ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణీలో రాధా రంగ మిత్రమండలి





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో రాధా రంగ మిత్రమండలి అధ్యక్షుడు బుల్లెట్ ధర్మారావు,పద్మనాభుని శేఖర్, సేవకులు పాల్గొన్నారు.

# అపర భగీరథుడు కాటన్ దొర మహాశయుని జయంతి సందర్భంగా ఘన నివాళి



**ప. గో. జిల్లా,కలంకౌంటర్ :** అపర భగీరథుడు కాటన్ దొర జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించిన ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కోనా శ్రీనివాసరావు.

# జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు తాగునీటిని అందించేందుకు ప్రణాళికలు

- నీటి సమస్యను అధిగమించేందుకు కృష్ణానది నుంచి పైప్ లైన్ నిర్మాణం
- రూ.2.40 కోట్ల విలువైన ఆకుమర్రు సమగ్ర రక్షిత నీటి సరఫరా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కొల్లు రవీంద్ర





**తరకటూరు,కలంకౌంటర్ :** జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి తాగునీరు అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. గురువారం ఆయన తరకటూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్ద ఆకుమర్రు సమగ్ర రక్షిత నీటి సరఫరా అభివృద్ధి పనులు యస్.యస్ ఫిల్టర్స్ మరమత్తుల శంఖుస్థాపన కార్యక్రమములో పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మచిలీపట్నం పరిసర ప్రాంతంలోని ప్రజలకు తాగునీటిని అందించేందుకు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు నాడు దాదాపు 200 ఎకరాల్లో తరకటూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును ఏర్పాటు చేశారని, నాటి నుంచి టిడిపి అధికారంలో ఉన్న సమయంలో వాటి నిర్వహణ బాధ్యతలను చేపడుతూ వస్తోందన్నారు. 2014-19 టిడిపి ప్రభుత్వ హాయంలో పాత వాటి స్థానంలో నాణ్యమైన పైపులైన్లను నిర్మించిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. నేడు రూ.2.40 కోట్ల వ్యయంతో ఆకుమర్రు సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకానికి నాలుగు ఫిల్టర్ బెడ్ల మరమ్మతులు, ఇతర అభివృద్ధి పనులకు నిధులను వెచ్చిస్తున్నామన్నారు. ఈ స్కీము ద్వారా మచిలీపట్నం మండలంతోపాటు పెడన నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలకు దాదాపు 55 వేల మంది జనాభాకు ప్రతిరోజు తాగునీటిని అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలో ఏడు నియోజకవర్గాలకు కలిపి దాదాపు రూ.2 వేల కోట్ల జల్ జీవన్ మిషన్ కేంద్ర ప్రభుత్వ నిధులు అందుబాటులో ఉన్నాయని, వీటికి రాష్ట్ర ప్రభుత్వ నిధులను జోడించి విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వద్ద నుంచి జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు పైప్ లైన్ నిర్మాణం చేపట్టి పూర్తిస్థాయిలో నీటిని అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రణాళికలు సిద్ధమవుతున్నట్లు మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాలలో సిసి రోడ్లు, అదేవిధంగా గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం ద్వారా దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేపట్టామన్నారు. అదేవిధంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్ను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్నామని, దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం ఏట రూ.33 వేల కోట్లను వెచ్చిస్తోందన్నారు. పాఠశాలలు పున ప్రారంభించే నాటికి కుటుంబంలో ఎంతమంది చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం పథకం ద్వారా రూ.15 వేలు నేరుగా వారి తల్లులు ఖాతాలకు జమ చేస్తామ న్నారు. అదేవిధంగా ఉచిత గ్యాస్ కు సంబంధించిన నగదు మొత్తాన్ని ముందుగానే లబ్ధిదారుల ఖాతాలకు జమ చేసే విధంగా రూపకల్పన చేస్తున్నామని, రైతులకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం త్వరలోనే ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తాగునీటి సమస్య తీర్చేందుకు అవసరమైన నిధులను కేటాయించి కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరిస్తోందన్నారు. పెడన నియోజకవర్గంలోని దాదాపు అన్ని రక్షిత మంచినీటి పథకాలకు గత ప్రభుత్వ హయాంలో అవసరమైన నిధులు కేటాయింపు జరగక మరుగున పడ్డాయని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫిల్టర్ బెడ్లు తదితర పనుల మరమ్మతులకు నిధులను కేటాయిస్తున్నారన్నారు.





ఎం ఎల్ ఏ ఆరని శ్రీనివాసులు జన్మదినోత్సవం సందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు,సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

–తిరుపతి,కలంకౌంటర్ :

# ప్రతిపక్షంలో ఉన్నప్పటి కసితో పనిచేయాలి: మంత్రి నారా లోకేశ్

**అమరావతి, కలంకౌంటర్ :** రాష్ట్ర ప్రభుత్వం గత 11 నెలల్లో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అధికారంలో ఉన్నప్పటికీ ప్రతిపక్షంలో ఉన్నప్పటి కసితో పనిచేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గుంతకల్లు నియోజకవర్గం గుత్తి సమీపంలోని రామరాజుపల్లిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, “బాబు సూపర్-6’, ‘బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ’లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం,” అని తెలిపారు. 11 నెలల ప్రజా ప్రభుత్వంలో వృద్ధాప్య పింఛన్‌ను రూ.4 వేలకు, వికలాంగుల పింఛన్‌ను రూ.6 వేలకు పెంచామని, దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పింఛన్ ఇవ్వడం లేదని గుర్తుచేశారు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామని, ఉచిత గ్యాస్ పథకం ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని వివరించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, జూన్ మాసంలో ‘తల్లికి వందనం’, ‘అన్నదాత సుఖీభవ’ పథకాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు.

# ఎపరిపాలనలో పారదర్శకతకు “ఈ-ఆఫీస్ - జిల్లా ఎస్పీ వకుల్ జిందల్





**విజయనగరం, కలంకౌంటర్ :** జిల్లా పోలీసు కార్యాలయ పరిపాలనలో పారదర్శకతను, వేగవంతమైన సేవలందించేందుకు “ఈ-ఆఫీస్” విధానాన్ని మరింత మెరుగ్గా అమలు చేసేందుకు జిల్లా పోలీసు కార్యాలయ ఉద్యోగులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై, శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - ప్రభుత్వం డిజిటలైజేషను దిశగా అడు గులు వేస్తూ, కార్యాలయ పరిపాలనలో పారదర్శకతను, వేగవంతంగా సేవలందించేందుకు “ఈ-ఆఫీసు” విధానాన్ని ప్రారంభించిందన్నారు. ఈ-ఆఫీసు విధానంతో అధికంగా పేపర్లును వినియోగించకుండా, వేగవంతంగా సేవలందించే వెసులుబాటు ఉంటుందన్నారు. ఈ వ్యవస్థ ద్వారా నోట్ ఫైళ్ళు, నిర్ణయాలు మరియు అధికారుల మధ్య సమాచార మార్పిడి పూర్తి స్థాయిలో డిజిటల్ రూపంలోనే జరుగుతుందన్నారు. “ఈ-ఆఫీసు” విధానాన్ని పరిపాలనలో వినియోగం వలన కార్యాలయ సిబ్బందికి సౌలభ్యంగా ఉండడమే కాకుండా, ఫైళ్ళకు భద్రత పెరుగుతుందన్నారు. భవిష్యత్తులో కూడా ఫైల్స్ పాడయ్యాయి, కాలిపోయాయి, చిరిగిపోయాయన్న ఇబ్బందులు ఉండవన్నారు. కావున, పోలీసు కార్యాలయ సిబ్బంది ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని, నిపుణులను అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని పోలీసు కార్యాలయ ఉద్యోగులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సూచించారు. ఈ-ఆఫీసు డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేటిక్ ఆఫీసరు ఆర్.నరేంద్ర మాట్లాడుతూ - ఈ-ఆఫీస్ వినియోగించడం ప్రారంభంలో కొద్దిగా ఇబ్బంది అనిపించినప్పటికీ, భవిష్యత్తులో ఎంత పనినైనా సులువుగా చేసుకొనే వెసులుబాటు ఉంటుందన్నారు. ప్రతీ రోజూ అర గంట సమయాన్ని ఈ-ఆఫీసు పట్ల అవగాహన కోసం వినియోగిస్తే, సులువుగా నిష్ణాతులు కావచ్చునన్నారు. ఈ-ఆఫీసు వినియోగించడం వలన పంపిన ఫైల్స్ ఎవరి వద్దన పెండింగులో ఉన్నాయన్న విషయాన్ని సులువుగా తెలుసుకోవచ్చునని డిఐఓ ఆర్.నరేంద్ర అన్నారు. ఈ-ఆఫీసు శిక్షణ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) పి.సౌమ్యలత, డిఐఓ ఆర్.నరేంద్ర, ఎఓ పి.శ్రీనివాసరావు, పర్యవేక్షకులు వెంకటలక్ష్మి, రామకృష్ణ, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, పోలీసు కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఇంటూరి



**కందుకూరు,కలంకౌంటర్ :** ఇటీవల హత్యకు గురైన తెలుగుదేశం పార్టీ నేత ముప్పవరపు వీరయ్య చౌదరి కుటుంబాన్ని పరామర్శించేందుకు ఈ రోజు ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబోలు గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని హెలిప్యాడ్ వద్ద జిల్లా మంత్రులు, సహచర శాసనసభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు.


# మహా ద్వారం ప్రారంభోత్సవ ఆహ్వాన కరపత్రముల విడుదల







**నరసరావుపేట,కలంకౌంటర్ :** స్థానిక విజయ్ కుమార్ జువెలరీ షాప్ నందు శ్రీ శృంగేరి శంకరమఠం నందు మహాద్వారం నిర్మించిన సందర్భంగా 20 వ తేదీ మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు సువర్ణ భారతి మహోత్సవాల సందర్భంగా , నర్సరావుపేట పట్టణంలో 36 సంవత్సరముల క్రిందట నిర్మించిన శ్రీ శృంగేరి శంకరమఠం వార్షికోత్సవం సందర్భంగా శృంగేరి శ్రీ విధుశేఖర భారతీ స్వామి వారి స్వహస్తములతో ప్రారంభించబడుతున్నది. దీ నికి సంబంధించిన కరపత్రాలు రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ కుమార్ చే ఆవిష్కరించారు. కరపత్రములను విడుదల చేసిన వారిలో పాల్గొన్నవారు ఇస్సా పాలెం ఆర్యవైశ్య అన్నదాన కమిటీ కన్వీనర్ బత్తుల మురళి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెరుమాళ్ళ సత్యనారాయణ,శ్రీ వాసవి మిత్ర మండలి అధ్యక్షులు చేగు వెంకటేశ్వరరావు, వెల్లంపల్లి కేశవరావు, పల్లబోతు ప్రకాష్ రావు, తాళంకి శివ ఆంజనేయులు, తాళంకి అనిల్ కుమార్, తోమ్మండ్రు శ్రీనివాసరావు నేరెళ్ల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

VAARAHI
— SILKS —
Threads of Luxury, Woven with love...




Patola Banaras | Kanjeevaram | Paithani | Organza | Chikankari | Soft Pattu | Muslin
Bandhini | Kanchi Tissue | Crush Tissue | Designer Tussar | Georgette | Fancy | Ikkat
VAARAHI SILKS Ph. 91000 03343 | www.vaarahisilks.com
Road No. 36, Jubilee Hills | Road No.1, Kukatpally.
SCAN TO FOLLOW US ON
INSTAGRAM FACEBOOK










Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com